

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 01 డిశంబర్ 2023 పేజీలు : 04


# దేశంలో ఉన్న మహిళలను లక్షాధికారులు చేయాలన్నదే ప్రధాన మంత్రి లక్ష్యం

## - కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్





ఉచిత గ్యాస్ కనెక్షన్‌ను పంపిణీ చేస్తున్న దృశ్యం,సమావేశంలో మాట్లాడుతున్న ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్, చెక్‌ను పంపిణీ చేస్తున్న దృశ్యం

**గోరంట్ల,నవంబర్ 30,ప్రభాతవార్త:** మహిళలను లక్షాధికారులు చేయాలన్నదే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ముఖ్య లక్ష్యం లని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ పేర్కొన్నారు.గురువారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.దేశ ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్ విధానంద్వారా వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాల్లో దేశంలోని వివిధ జిల్లాలో కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల లబ్ధిదారులతో ప్రధాన మంత్రి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థికశాఖమంత్రివర్యులు బుగ్గన రాజేంద్రనాథ్,ఫైనాన్స్ కార్యదర్శి ఎస్ఎస్ రావత్,రాష్ట్ర గృహ నిర్మాణ కార్యదర్శి అజయ్ జైన్,జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు,ఎమ్మెల్యే శంకర నారాయణ, ఎమ్మెల్సీ మంగమ్మ,ఉమ్మడి జిల్లా జడ్పి చైర్మన్ గిరిజమ్మ,సర్పంచ్ సరోజనాగేనాయక్ తదితరులు పాల్గొన్నారు.ఈసందర్భంగా కేంద్రఆర్థిక శాఖమంత్రి మాట్లాడుతూ విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్రను ప్రధాని మోదీ 15 నవంబర్‌న జార్ఖండ్‌లోని ఖుంటి నుండి దేశవ్యాప్తంగా కేంద్రప్రభుత్వ పథకాల ప్రయోజనాలను నింపడానికి ప్రారంభించారు.కేంద్ర ప్రభుత్వం ప్రధాన పథకాల గురించి పౌరులకు తెలియజేయడం,సాధికారత కల్పించడం లక్ష్యంగా దేశవ్యాప్తంగా ఔట్రిచ్‌చౌవర ఉంది.కేంద్ర ప్రభుత్వం ప్రధాన పథకాలలో 100శాతం సంతృప్తి మైలురాళ్ళు అదిగమించాలని పేర్కొన్నారు. అనంతరం ఉజ్వల 2.0 పథకం ద్వారా కేంద్ర ఆర్థికశాఖ మంత్రి చేతుల మీదుగా గ్యాస్ మరియు స్టౌ పంపిణి లబ్ధిదారులకు సాయి లీలా,సౌదర్య పంపిణీ చేశారు.లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో,స్టేట్ బ్యాంక్ ఆధ్వర్యంలో స్వయం సహాయక మహిళా సంఘాలకు రెండు కోట్ల రూపాయలు విలువ చేసే అనంతరం పట్టణంలోని మోడీ ప్రచార పథాన్ని తిలకించారు.చౌకు ధర దుకాణం 1248003 తనిఖీ చేశారు.గుమ్మయ్యగారిపల్లి క్రాస్‌లో ఉన్న చౌక ధాన్యపు దుకాణాన్ని తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న మళ్లీ రావాలి.. ఆశీర్వదించండి.. ఎమ్మెల్యే



ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

**అనంతపురం, నవంబర్ 30 ప్రభాతవార్త బ్యూరో** ప్రజా సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మళ్లీ అధికారంలోకి రావాలని, అందరూ ఆశీర్వదించాలని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. బుక్కరాయ సముద్రం మండలం చెన్నంపల్లి గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. గ్రామ సచివాలయ పరిధిలో వైఎస్ఆర్‌సిపి జెండాను ఆవిష్కరించారు. అనంతరం లబ్దిదారుల జాబితాను ఆవిష్కరించారు. గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల లబ్దిని బుక్లెట్ ద్వారా ఆయా కుటుంబాలకు వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన భవిష్యత్తులో కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో తిరిగి సీఎంగా చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు, వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రామగిరి మండలంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన




మంగమ్మతో కలిసి విలేజ్ క్లీనిక్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి, రైతు భరోసా కేంద్రం ప్రారంభోత్సవ కేంద్రంలో వైసిపి నాయకులతో ఎమ్మెల్యే

**అనంతపురం, నవంబర్ 30 ప్రభాతవార్త బ్యూరో** రాప్తాడు శాసనసభ్యులు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి గురువారం రామగిరి మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. రామగిరి మండలం నసనకోట గ్రామంలో రైతు భరోసా కేంద్రం, వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లీనిక్ భవనాలను ఎమ్మెల్సీ మంగమ్మతో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం దుబ్బారపల్లిలో వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి ప్రారంభించి అక్కడే రైతుకు ఎరువులు పంపిణీ చేశారు. అక్కడి నుంచి పేరుకు చేరుకుని సచివాలయం-1 పరిధిలో వైఎస్ఆర్‌సిపి రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. అక్కడే వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరించి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదవాళ్లను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటున్నారు. ఆయన ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలో సంపన్న వర్గాలు, పేద వర్గాలు మధ్య సమానత్వం తీసుకొచ్చారు. దళిత, గిరిజన, బడుగు, బలహీన, మైనార్టీ వర్గాల వారిని ఉన్నతస్థానాల్లో కూర్చోబెట్టారు. జనాభా ప్రాతిపదికన కులగణన చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేశారు. వైఎస్ఆర్ ఉచిత పంటల బీమా ద్వారా అన్ని పార్టీల వారు డబ్బులు తీసుకున్నారు. ఇన్‌పుట్ సబ్సిడిలు తీసుకున్నారు. అన్ని పార్టీలు, వర్గాల వారు పథకాలు తీసుకున్నారు. డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తానని చెప్పి నమ్మించి చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత నిలువునా మోసం చేశాడు. జగనన్న వచ్చిన తర్వాత డ్వాక్రా రుణాలన్నింటిని 60 లక్షల మంది అక్క చెల్లెమ్మల బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. 60 లక్షల మంది మహిళలకు సున్నా వడ్డీకి రుణాలిచ్చారు. 45 ఏళ్ల దాటిన మహిళలకు చేయూత పథకం ద్వారా ఏడాదికి రూ.18,500 డబ్బులు ఇస్తున్నారు. ప్రతిదశలోనూ మహిళలకు అండగా నిలిచారు. 2 లక్షల 40 వేల కోట్ల డబ్బులను సంక్షేమ పథకాల ద్వారా పేదల అకౌంట్లలో జమ చేశారు. అలాంటి ముఖ్యమంత్రిని మరోమారు ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.

# తొలి మహిళా చైర్‌పర్సన్‌గా ఫిర్దోస్‌భాను ఖలీల్

★ అట్టహాసంగా మార్కెట్‌యార్డ్‌కమిటీ ప్రమాణస్వీకార వేడుకలు ★ భారీగా తరలివచ్చిన ముస్లిం మైనార్టీలు




ప్రమాణస్వీకారం చేస్తున్న ఫిర్దోస్‌భాను ఖలీల్ ,



మహేంద్రరెడ్డి ప్రమాణస్వీకారం చేస్తున్న దృశ్యం

**హిందూపురం, నవంబర్ 30 ప్రభాతవార్త** హిందూపురం వ్యవసాయ మార్కెట్‌యార్డ్ చరిత్రలో మొట్టమొదటి మహిళా చైర్‌పర్సన్‌గా ఆర్‌కె ఫిర్దోస్‌భాను ఖలీల్ ప్రమాణస్వీకారం చేసి చరిత్ర సృష్టించారు. మార్కెట్‌యార్డ్ కొత్త కమిటీ ప్రమాణస్వీకారం వేడుకలు గురువారం అత్యంత వైభవంగా జరిగాయి. వైసిపి నాయకులు ఆర్‌కె ఖలీల్ సతీమణి ఫిర్దోస్‌భాను చైర్‌పర్సన్‌గా, అంటే ఎంతో మక్కువని అందుకే ఈ సారి మార్కెట్‌యార్డుచైర్‌పర్సన్ పదవిలో ముస్లిం మహిళను నియమించారని హర్షం వ్యక్తం చేశారు. ఇక్కడికి ఇచ్చే రైతులకు సరైన న్యాయం చేస్తూ ప్రభుత్వం తమకు ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నెరవేర్చాలని కోరారు. మార్కెట్‌యార్డులో ఏవైనా సమస్యలు వుంటే తన దృష్టికి తీసుకరావాలని వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని గెలిపించుకుంటే మంత్రి పదవి కూడా వస్తుందని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైసిపి ముఖ్యనేత చల్లపల్లి బాబురెడ్డి తమ అందరి దేవుడని వైస్‌చైర్మన్ మహేంద్రరెడ్డి కృతజ్ఞతగా పేర్కొన్నారు. అనంతరం బాబురెడ్డిని పలువురు ఘనంగా సత్కరించారు. కాగా జామియా మసీద్ కమిటి ముతవల్లి నూరుల్లాఖాన్, మాజీ ముతవల్లిలు కలీముల్లా, తలహా, సానే ముతవల్లి

బాబురెడ్డిని సత్కరిస్తున్న దృశ్యం, ఫిర్దోస్ ఖలీల్ దంపతులకు సన్మానం

రాచపల్లికి చెందిన యువనాయకులు మహేందర్ నాథ్‌రెడ్డి, మరో 13 మంది పాలకమండలి సభ్యులుగా యార్డ్ ఇన్‌చార్జ్ కార్యదర్శి కిషోర్ వారిచేత నిబంధనలకు అనుగుణంగా ప్రమాణ స్వీకారం చేయించారు. వైసిపి ఇన్‌చార్జ్ టిఎన్ దీపిక, వైసిపి ముఖ్యనేతలు గుడ్డంపల్లి వేణురెడ్డి, చల్లాపల్లి బాబురెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. దీపికా మాట్లాడుతూ నూతన కమిటీ ప్రతినిధులకు శుభాకాంక్షలు చెబుతూ సిఎం జగనన్నకు బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీలు హామి ఇచ్చారు. వీరితో పాటు వాల్మీకి కార్పోరేషన్ చైర్మన్ పొగాకు రామచంద్ర, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌గని, వైసిపి మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్‌రెడ్డి, చౌళూరు మధుమతిరెడ్డి, మున్సిపల్‌వైస్‌చైర్మన్లు బలరామిరెడ్డి, జబీవుల్లా, చిలమత్తూరు ఎంపిపి పురుషోత్తంరెడ్డి, రైతు సంఘం నాయకులు వెంకటరామిరెడ్డి, తదితరులు వివిధ అంశాలపై ప్రసంగించారు. హిందూపురం వైసిపి ఎమ్మెల్యే టికెట్ దీపికవేణుకు కేటాయించినందున ఆమెను హుమాయున్, తదితర ముస్లిం మత పెద్దలు, ముస్లిం యువత పెద్దసంఖ్యలో తరలిరావడం విశేషం. అదేవిధంగా నూతన పాలకమండలి ప్రతినిధులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొటిపి హనుమంతరెడ్డి, కొల్లకుంట ఆనంద్‌రెడ్డి, శ్రీరామరెడ్డి, కౌన్సిలర్లు శివకుమార్, ఆసిఫుల్లా, మండి మర్చట్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీకాంత్, వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# కనకదాసు కీర్తనలను ఆదర్శంగా తీసుకోవాలి

- రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి కెవి.ఉషాశ్రీ చరణ్ - ఘనంగా కనకదాసు రాష్ట్రస్థాయి జయంతి మహోత్సవం




నివాళులు అర్పిస్తున్న మంత్రి ఉషాశ్రీ చరణ్, జిల్లా కలెక్టర్ గౌతమి, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు , డప్పు వాయిద్యాలు వాయిస్తున్న మంత్రి, ప్రజా ప్రతినిధులు


**అనంతపురం న్యూటౌన్, నవంబర్ 30 ప్రభాతవార్త** శ్రీకనకదాసు జయంతి మహోత్సవం సందర్భంగా గురువారం అనంతపురంలోని గుత్తి రోడ్‌లో ఉన్న కనకదాసు విగ్రహానికి పూలమాలలు వేసి రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి కెవి.ఉషాశ్రీ చరణ్, జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి తదితరులు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏడిసిసి బ్యాంక్ చైర్మన్ పర్సన్ లిఖిత, ఆర్టిసి జోనల్ చైర్మన్ మంజుళ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గుత్తి రోడ్‌లోని కనకదాసు కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి కెవి.ఉషాశ్రీ చరణ్ మాట్లాడుతూ.. అధికారికంగా శ్రీకనకదాస జయంతి మహోత్సవం నిర్వహించేందుకు అన్ని రకాలుగా సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుబ అభివృద్ధి, సంక్షేమ కార్పోరేషన్ చైర్మన్ కోటి సూర్య ప్రకాష్‌బాబు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఉమాదేవి, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, బిసి కార్పోరేషన్ ఈడి సుబ్రహ్మణ్యం, రిటైర్డ్ జిల్లా జడ్జి కిష్టప్ప, రాష్ట్ర కురువ సంఘం అధ్యక్షులు జబ్బల శ్రీనివాస్, జిల్లా కురవ సంఘం అధ్యక్షులు ఈశ్వరయ్య, జిల్లా కురువ సంఘం ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య, నగరపాలక సంస్థ మాజీ మేయర్ రాగే పరుశురాం, కూడేరు జడ్పిటిసి అశ్విని హరీష్, అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్లు సుభాషిని, రంగమ్మ, గంగాద్రి, బిసి హాస్టల్ వార్డెన్ల సంఘం జిల్లా అధ్యక్షులు మస్తాన్, ప్రధాన కార్యదర్శి కుళ్లాయప్ప, కోశాధికారి ఠాగూర్, రాజశేఖర్‌నాయుడు, అనంతపురం డివిజన్‌లోని అందరూ బిసి హాస్టల్ వార్డెన్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూగర్భంలో మృత్యుఘంటికలు

❖ కూలీల ప్రాణాలు పోతున్నా పట్టని పర్యవేక్షణ ❖ అక్రమాలకు ఊతంగా మారిన అధికారుల ఉదాసీనత



ఒకటి అరా తప్ప కనిపించని కార్మికులకు ఊపిరిపోయాల్సిన మెకానికల్ వెంటిలేషన్స్



మృత్యుకుహరాన్ని తలపిస్తున్న భూగర్భ గని



అధికారులకు పట్టని అక్రమ రవాణా..!

**తాడిపత్రి, నవంబరు30, ప్రభాతవార్త:** గనుల మాఫియా బరితెగింపుకు అధికారుల ఉదాసీనత తోడవడంతో కార్మికుల ప్రాణాలకు రక్షణ కరవవుతోంది. బండరాళ్లతో సహవాసం చేసే కార్మికులకు కనీస రక్షణ లేకపోవడంతో దినదిన గండం నూరేళ్ల ఆయుష్షు అన్న చందంగా కార్మికులు కాలం వెళ్లదీస్తున్నారు. బతుకుదెరువు కోసం భూగర్భాన్ని పిండి చేస్తున్న కూలీలు వాటికిందే సమిధలవుతున్నారు. ఆ రాళ్లతో వ్యాపారాలు చేసేవారు మాత్రం రూ. కోట్లకు పడగలెత్తుతున్నారు. ఈ తంతు వెనుక అధికారుల అండదండలు పుష్కలంగా ఉండటంతో అక్రమాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. విలువైన, నాణ్యమైన స్టీటైట్ ఖనిజానికి పేరొందిన పెద్దవడుగూరు మండలం కొండుపల్లిలో ఈ దందా మరింత శృతి మించుతోంది. గనుల భద్రత శాఖ, భూగర్భ గనుల శాఖ, రెవెన్యూ, పోలీసు శాఖల మధ్య సమన్వయలోపం అక్రమార్కులకు వరంగా మారుతోంది.

**- భూగర్భంలో దగా పనులు**

తాడిపత్రి పరిసర ప్రాంతాల్లో సహజసిద్ధంగా ఏర్పడిన కొండలను,భూగర్భ గనులను కొందరు లక్ష్యంగా చేసుకొని ఆక్రమణలు, అక్రమాల దందాను కొనసాగిస్తున్నారు. అనుమతులు గోరంత అక్రమాలు కొండంత అనే రీతిన తవ్వకాలు కొనసాగిస్తున్నారు. అనధికార పేలుళ్లతో, యంత్రాల సాయంతో పగలు రాత్రి తేడాలేకుండా ఇష్టారీతిన తవ్వేస్తున్నారు. నాణ్యమైన స్టీటైట్, డోలమైట్, లైమ్‌స్టోన్ ఖ'నిజాలను' లారీలు, ట్రాక్టర్ల సాయంతో అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. తాడిపత్రి గనుల శాఖ పరిధిలో లైమ్‌స్టోన్, స్టీటైట్, డోలమైట్, రోడ్‌మెటల్ వంటి ఖనిజాలున్న గనులు దాదాపు 100కు పైగా ఉన్నాయి. నిర్వహణలో లేనివి మరో 65 వరకుఉన్నాయి. దాదాపు 2,293 హెక్టార్లలో అనుమతులు పొందిన గనులు.. తవ్వకాల ద్వారా లక్షలాది టన్నుల ఖనిజాలను వెలికి తీస్తున్నాయి. ఇదంతా అనుమతులు, భద్రతా ప్రమాణాలకులోబడి సాగుతోందా అంటే ఏ మాత్రం లేదనే చెప్పాలి. నిబంధనలు అతిక్రమించకుండా గనులను పర్యవేక్షించాల్సిన నాలుగు శాఖల అధికారుల్లో క్షేత్రస్థాయి అధికారుల నుంచి ఉన్నతాధికారుల వరకు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని, ఫలితంగా సహజ వనరుల దోపిడీ, కార్మికుల పట్ల నిర్లక్ష్యం కొనసాగుతూనే ఉన్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎక్కడైనా, ఏవైనా ప్రమాదాలు సంభవించినప్పుడు మాత్రమే సంబంధిత అధికారులు మిగతా 3 లో



నిబంధనలు తొక్కేసి బయటికి వస్తున్న ఖ'నిజం'

# పాఠశాలలో.. విద్యార్థులతో పనులు

- అపరిశుభ్రతను తొలగిస్తూ 20 మంది విద్యార్థులకు అస్వస్థత
- ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు
- పరామర్శించిన టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్

**కదిరి, నవంబర్ 30 ప్రభాతవార్త** పాఠశాల ఆవరణం, తరగతి గదులు, పరిసరాలు అపరిశుభ్రంగా నెలకొనడంతో విద్యార్థులు తరగతి గదిని శుభ్ర పరుస్తుండగా గూళ్లను కట్టుకున్న ఈగలు కుట్టడంతో 20 మంది విద్యార్థినీలు అస్వస్థతకు గురైన ఘటన శ్రీ సత్యసాయి జిల్లా కదిరి పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో చోటు చేసుకుంది. గురువారం పాఠశాలలోని తరగతి గది అపరిశుభ్రంగా ఉండటంతో ఉపాధ్యాయులు విద్యార్థుల చేత తరగతి గదిని శుభ్రం చేసుకోవాలని సూచించగా తరగతి గదిలో పైన గూళ్లు కట్టుకున్న అపరిశుభ్రతను తొలగిస్తుండటంతో ఈగలు కరవడంతో శరీరంపై దద్దుర్లు రావడంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. హుటాహుటిన కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్సలు అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్, విద్యార్థి సంఘాల నాయకులు ఆసుపత్రికి చేరుకుని విద్యార్థులను పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులను కోరారు.

**-పారిశుద్ద్యం పునరుద్ధరించాలి**

**-మున్సిపాలిటీ బాధ్యత తీసుకోవాలని**

**హెచ్చరిక -మీరు చేయని పక్షంలో విద్యార్థులతో కలిసి ధర్నా : టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట**

విద్యార్థులకు అస్వస్థతకు గురై ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న కందికుంట విద్యార్థులను పరామర్శించి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల నుంచి 20 మంది విద్యార్థినీలు అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చేరడం జరిగిందని, కాలుష్యం, వాతావరణం కాలుష్యం వల్ల శరీరంపై దద్దుర్లు రావడం జరుగుతుందని, పాఠశాలలో పారిశుద్ధ్యం పడకేసిన పరిస్థితుల్లో విద్యార్థినీలు అస్వస్థతకు గురయ్యారన్నారు. పాఠశాల పక్కన నివాసం ఉన్నవారు అందరూ కూడా చెత్తను మున్సిపల్ వారు తీయనప్పుడు స్కూల్‌లో వేస్తున్నారని, గతంలో విద్యార్థులు రోడ్డుపైకి వచ్చి బైటాయించారన్నారు. అయినప్పటికీ మున్సిపల్ శాఖ అధికారులు ఏ మాత్రం చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. మున్సిపాలిటీ దీనిని చాలా సీరియస్‌గా తీసుకోవాలని డిమాండ్ చేశారు. వర్షాలు పడినప్పుడు వాతావరణంలో



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులు



పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

మార్పులు వచ్చినప్పుడు అపరిశుభ్రమైనటువంటి జీవన ప్రమాణాలతో ప్రజలు ఇబ్బందులు పడి అనారోగ్యం పాలై పరిస్థితులు గమనిస్తున్నామని ఈ రెండు కలిసి ఆసుపత్రులు ఫుల్ అయిపోయి ప్రజలేమో నిల్ అయిపోతున్నారన్నారు. పట్టణంలో అన్ని చోట్ల పారిశుద్ధ్యం పడకేసిందని విమర్శించారు. ఇటువంటి పరపిస్థితులకు మున్సిపాలిటీ బాధ్యత వహించాలని హెచ్చరిక జారీ చేస్తున్నామన్నారు. పారిశుద్యాన్ని పునరుద్దరించాలని, పూర్తిస్థాయిలో దృష్టి పెట్టాలని టిడిపి తరుపున డిమాండ్ చేస్తున్నామన్నారు. మీరు చేయనిపక్షంలో విద్యార్థులతో కలిసి మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాన్ని చేస్తామని హెచ్చరించారు. మున్సిపాలిటీలో అంతులేని నిర్లక్ష్యం వల్ల పిల్లలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మున్సిపాలిటీలో జీవనం సాగిస్తున్న ప్రజలను అనారోగ్యం నుంచి కాపాడాలని తెలిపారు.

**చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ :**

పాఠశాలలో అపరిశుభ్ర వాతావరణం నెలకొనడంతో విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారని, బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని పలు విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. పారిశుద్ధ్యం పునరుద్దరించుకోకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

04ATP30_04ATP30.qxd 30-11-2023 PM 11:23 Page 1



# వైసిపి నేత ఆర్‌కె ఖలీల్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

హిందూపురం టౌన్, నవంబర్ 30 ప్రభాతవార్త

పట్టణ వైసిపి నాయకులు ఆర్‌కె ఖలీల్ సతీమణి ఫిర్దోస్ భాను హిందూపురం వ్యవసాయ మార్కెట్‌యార్డు నూతన చైర్‌పర్సన్‌గా ప్రమాణస్వీకార మహోత్సవానికి గురువారం ఉదయ ం భారీ సంఖ్యలో వైసిపి శ్రేణులు, ముస్లిం మైనా ర్టీలు, యువకులు ర్యాలీ నిర్వహించారు. ఆర్‌కె ఖలీల్ ఆధ్వ ర్యంలో జరిగిన ఈ ర్యాలీ స్థానిక ఎంఎఫ్ రోడ్డు నుండి ప్రారంభమై బండిమోట్ సర్కిల్, చర్చి రోడ్డు, పెను కొండ రోడ్డు, రైల్వే రోడ్డు మీదుగా రహమత్‌పురం సర్కిల్‌కు చేరు కుంది. అక్కడ వైసిపి ఇన్‌చార్జ్ దీపిక వేణురెడ్డి, ఇతర నాయ కులు ర్యాలీలో పాల్గొని మార్కెట్‌యార్డుకు చేరుకున్నారు. దాదాపు 3 గంటలసేపు కోలాహలంగా సాగుతూ ప్రధాన సర్కిళ్ల వద్ద బాణ సంచా పేల్చి డోలు, తప్పెట్ల మోతలతో హోరెత్తించారు. వందకు పైగా ఆటో లు వైఎస్ఆర్ జెండాలతో ముందుకు సాగాయి. అదేవిధంగా ఇత



ర్యాలీలో ఇన్‌చార్జ్ దీపిక, ఆర్‌కె ఖలీల్



వందలాది బైకులతో ర్యాలీ దృశ్యం

ర వాహనాలు కూడా ర్యాలీలో అనుసరిం చాయి. ఖలీల్ ఆత్మీయులైన సాదిక్ ఖాన్, షేక్‌షబ్బీర్, హారుణ్, అజ్జు, ఇమ్రాన్, సోనూలు ర్యాలీ విజయవంతం కావడానికి కీలకపాత్ర పోషించి సూపర్ హిట్ చేశారు.

# ఉరవకొండ టౌన్ బ్యాంకు లైసెన్సు రద్దుకై ఆర్బీఐకు ప్రతిపాదిస్తూ తీర్మాణం..!

## -బ్యాంకు డిపాజిటర్లతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో నిర్ణయం - సెక్యూరిటీ డిపాజిట్ సొమ్ము తెచ్చుకోవడానికి మరోమార్గం లేదన్న అధికారులు - ఆర్బీఐ ఆమోదిస్తే కనుమరుగుకానున్న 90 ఏళ్ళ చరిత్ర కల్గిన బ్యాంకు - 4న జిల్లా కేంద్రంలో జరిగే స్పందనలో కలెక్టర్‌కు విన్నవించాలని నిర్ణయం

ఉరవకొండ, నవంబర్ 30 ప్రభాతవార్త

ఉరవకొండ కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకు లైసెన్సు రద్దుకై రిజ ర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ)ను కోరుతూ బ్యాంకు ద్వా రా ప్రతిపాదనలు పంపడా నికిగాను బ్యాంకు డిపాజిటర్లు ఏకగ్రీ వంగా తీర్మాణం చేశారు. పట్టణంలోని గాంధీ బజార్‌లోగల టౌన్ బ్యాంకు సొంత భవనంలో గురువారం బ్యాంకు ఉపాధ్యక్షుడు చంగల మహేష్ అధ్యక్షతన బ్యాంకు సీఈఓ కరణం వేద మూర్తి ఆధ్వ ర్యంలో డిపాజిటర్లతో ప్రత్యేక సమావేశం జరుగగా డైరెక్టర్లు పెద్ద కోట్ల రమేష్, కణేకల్లు ఖాజామైనుద్దీన్ కొందరు డిపాజిటర్లు హాజర య్యారు. తీర్మాణానికి ముందు బ్యాంకు ఉపాధ్యక్షుడు, చంగల మహేష్ సీఈఓ కరణం వేదమూర్తి మాట్లాడుతూ బా ంకు షేరు మొత్తాన్ని కనీసం 1.5 కోట్ల రూపాయలు పెంచుకోవాలని ఆర్బీఐ 2024 ఫిబ్రవరి 24 వరకు గడువు పొడిగిం చిందన్నారు. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో షేరు మొత్తాన్ని పెంచుకునే అవకాశం లేకపోవడం, డబ్బులు చెల్లించమని డిపాజి టర్ల నుండి ఒత్తిడులు అధికం కావడంతో బ్యాంకు అధ్యక్షు డితోపాటు మరో ఆరుగురు డైరెక్టర్లు ఇదివరకే రాజీనామా చేశార న్నారు. డిపాజిటర్లందరికీ డబ్బులు చెల్లించాలంటే బ్యాంకు లైసెన్సును ఆర్బీఐకు వెనక్కు ఇచ్చి వారివద్ద సెక్యూరిటీ డిపాజి ట్‌గావున్న 2.94 కోట్ల రూపాయలను వెనక్కు తెచ్చుకో వడం ఒక్కటే మార్గంగా అనుభవజ్ఞులు చెబుతున్నారన్నారు. ఇందుకోసం లైసెన్సు వెనక్కు ఇవ్వడానికి తీర్మాణం చేసి అందరూ సంతకాలు చేసి ఆర్బీఐ కు పంపితే ఆ ప్రతిపాదనను ఆర్బీఐ ఆమోదిస్తుందన్నారు. నెల, రెండు నెల ల్లో సెక్యూరి టీ డిపాజి ట్ సొమ్ము బ్యాంకుకు వస్తే ఆర్బీఐ నియమించే



తీర్మాణంను చదివి వినిపిస్తున్న బ్యాంకు ఉపాధ్యక్షుడు చంగల మహేష్



తీర్మాణాన్ని ఆమోదిస్తూ సంతకాలు పెడుతున్న డిపాజిటర్ల దృశ్యం

లిక్విడేటర్ బ్యాంకుకు వసూళు కావాల్సిన బకాయిలు 1.7 కోట్ల బకాయిలను వసూళు చేయించి 736 మంది డిపాజి టర్లకు వడ్డీతో కలిపి 4.22 కోట్ల రూపాయలను చెల్లించడానికి వీలుం టుం దని వివరించారు. ఈ ఏడాది జనవరిలో బ్యాంకు కొత్త పాలక వర్గం కొలువు దీరగా ఇప్పటివరకు 2 కోట్ల రూపాయల వరకు బకాయి లు వసూళు చేసి డిపాజిటర్లకు చెల్లించడం జరిగిందని వివరించారు. దీంతో కొద్దిసేపు వాదనలు కొనసాగగా డిపాజిటర్ల సందేహాలను బ్యాంకు ఉపాధ్య క్షులు, సీఈఓ నివృత్తి చేశారు. ఈ క్రమంలోనే డిపాజిటర్లందరూ బ్యాంకు లైసెన్సు రద్దుకే ఆర్బీఐకు ప్రతిపాదించాలని తీర్మాణించి ప్రతిపాదనల్లో సంతకాలు చేశారు. అంతే కాకుండా డిసెంబర్ 4వ తేదీన జిల్లా కలెక్టరేట్‌లో జరిగే స్పందన కార్యక్ర మంలో డిపాజిటర్లందరూ కలిసి వెళ్లి కలెక్టర్‌కు బ్యాంకు పరిస్థితులను తెలియ జేసి న్యాయం జరిగేలా చూడాలని విన్నవించాలని నిర్ణయించారు.

# 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమానికి స్పందన కరువు

## - కనిపించని ప్రజాప్రతినిధులు.. మమా అనిపిస్తున్న అధికారులు - కార్యక్రమం ఉద్దేశ్యం ఏమిటి.. జరుగుతున్న తంతు ఏమిటో..? - పార్టీనా.. ప్రభుత్వమా.. ఒకేరోజు పథకాల బోర్డులు, పార్టీ జెండా ఆవిష్కరణ - పార్టీకి ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రజాప్రనిధులు దూరం అవుతున్నారా..

పామిడి, నవంబర్ 30 ప్రభాతవార్త

మా నమ్మకం నేవ్వే జగన్ అంటున్న వైసీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమానికి మండలంలో స్పందన కరువైందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అక్టో బర్ 30న పట్టణంలోని రెహమత్ ఫంక్షన్‌హాల్ నందు వాలంటరీలు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు, వైసీపీ శ్రేణులతో సమావేశమైన గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ఇప్పటివరకూ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేసిన పథకాలు సాధించిన ప్రగతిని ప్రజలకు వివరిస్తూ ఎక్కడికక్కడ సంక్షేమ పథకాల బోర్డులను గ్రామాల మధ్యలో పార్టీ జెండాల ను ఆవిష్కరించాలని దిశానిర్దేశం చేసిన విషయం తెలిసిందే. ప్రభుత్వ కార్యక్ర మంగా ప్రకటించిన ప్రభుత్వం ప్రతిచోట ప్రజాప్రతినిధులు, గ్రామస్థులను సమన్వయం చేసుకు ంటూ 'ఆంధ్రప్ర దేశ్‌కు జగనే ఎందుకు కావాలి' కార్యక్ర మాన్ని జయప్రదం చేశాలంటూ ఆదేశాలు జారీ చేసింది. సచివాలయాల్లో అధికారులు ఆద్వర్యంలో స్థానిక ప్రజాప్రతినిధి అద్యక్షతన 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి'కి కార్యక్రమాన్ని మొదలు పెడుతుండగా అంతా అధికారపార్టీ ప్రచార సభల్లా మారిపోయి ఊకదం పుడు ఉపన్యాసాలతో సాగుతూ అక్కడే సంక్షేమ పథకాల బోర్డులను ఆవిష్కరింపజేస్తూ కేవలం గంటల వ్యవదిలో గ్రామం నడిబొడ్డున అధికార పార్టీ జెండాను ఆవిష్కరి స్తుండగా అధికా రులంతా మేము సైతం వైసీపీ కార్యకర్తలమే అన్న విధంగా వ్యహరిస్తున్నారన్న ఆరోపణలు బలంగానే వినిపిస్తున్నాయి. కార్యక్రమాలో వైసీపీ కార్యకర్తలు తప్ప ప్రజలు ఏమాత్రం కనిపించకపోవటం తదనంతరం వారంతా కలిసి వెంటనే గ్రామం నడిబొడ్డున పార్టీ జెండాను ఆవిష్కరిస్తుంటం కారణంగా మొత్తానికి 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమానికి ప్రజల నుండి స్పందన కరువైం దన్నది జగమెరి గిన సత్యమని పలువురు వాఖ్యాని స్తుంటం గమనార్హం. దీంతో ప్రజాప్రతినిధులు కార్యక్రమా ల్లో కనిపించక పోవటం కారణ ంగా ఉన్నటువంటి కొద్దోగొప్పో కార్యకర్తల తోనే అధికారులు మమా అనిపిస్తూ ఎక్కడి వారు అక్కడికి వెళ్ళిపో తున్నారన్నది పలువురి వాధన. అసలు ఇది





ఏపికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమంపై దిశానిర్దేశం చేస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్ (ఫైల్‌ఫోటో).

ప్రభుత్వ కార్యక్ర మమా.. లేక పార్టీ కార్యక్రమ మా.. ఒకేరోజు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సాధిస్తున్న ప్రగతికి సంబంధించిన బోర్డులను ఆవిష్కరిస్తూనే పార్టీ జెండాను సైతం ఆవిష్కరి స్తుండటంతో 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం ఉద్దేశ్యం ఏమిటి.. అక్కడ జరుగుతున్న తంతు ఏమిటో.. అన న్నది అంతు పట్టని విధంగా తయారైంది. మండలంలో ఎంపీపీ, జడ్పీటీసీ, వైస్ఎం పీపీలు, ఎంపీ టీసీలు, సర్పంచులు ఇలా అనేకమంది ప్రత్య క్ష ఎన్నికల్లో ప్రజల నుండి అధికారపార్టీ తరుపున ఎన్నికైన వారే ఇదేక్రమంలో ఇక్కడ ఏడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్ కూడా ఉన్నారు. మరి 'ఆంధ్ర ప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమంలో అన్నీతామై వ్యవహ రించాల్సిన ప్రజాప్రతి నిధులు అసలు కార్యక్రమాలకు ఎందుకు హాజరు కావటం లేదు.. వారు దూరం అవు తున్నా రా.. వారిని దూరం పెడుతున్నారా.. అన్నది తేలాల్సి వుంది.

# నామమాత్రంగామున్సిపల్ కౌన్సిల్ సమావేశం - 9.64 కోట్లతో మున్సిపల్ బడ్జెట్

పుట్టపర్తిటౌన్, నవంబర్ 30, ప్రభాతవార్త

పుట్టపర్తి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నామమాత్రంగా జరిగింది. గురువారం 2024-25కుగాను 9.64 కోట్ల అంచనాతో మున్సి పల్ ఛైర్మన్ తుంగా ఓబుళపతిఅధ్యక్షతన జరిగిన సమావేశంలో కౌన్సిల్ ఆమోదం తెలిపింది. అనంతరం కౌన్సిలర్ సూర్యగౌడ్ మాట్లాడు తూ, పన్నులు రాబట్టడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని, ఆదా య వనరులు సమకూర్చుకోవడంలో తగు చర్యలు తీసుకోలేదని విమర్శిస్తూ 20 యేళ్ళ క్రితం నిర్మించిన ఆపార్ట్‌మెంట్ యజమాని ఎక్కడో బయటకు వెళ్ళి ఇరిగి వచ్చాక ఆ యేడాది నుండే పన్నులు కడుతున్నాడని, అలాకాకు ండా 20 యేళ్ళుగా నిర్మించిన అపార్ట్‌మెంట్‌లు నుండి పన్నులు వసూలు చేయాలని డిమాండ్ చేశారు. పారిశుద్ధ్యంలో చాలా వెనుకబడి ఉన్నామని, కార్మికులకు కావాల్సిన పరికరాలు అందించకుంటే వారు ఎలా పని చేస్తారని ప్రశ్నించారు. మున్సిపాలిటీ కావడంతో నిధులకోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయి ంచాలని కలెక్టర్ దృష్టికి తీసు కురావాలన్నారు. దీనిపై కమీషనర్ రాంభూపాల్ రెడ్డి మాటాల్డఉతూ, తగు చర్యలు తీసుకుంటామన్నారు. కౌన్సిలర్ సాయిగీత మాట్లాడుతూ, నిధులు ఉన్నప్పటికీ సమస్యలు పరిష్కరించడం లేదని, ప్రజలకు తాము జవాబు చెప్పలేకపోతున్నామని, త్రాగునీటి సమస్యకు నిధు లు ఉన్నా ఎందుకు ఉపయోగించడంలేదని ప్రశ్నించారు. వైస్ ఛైర్మన్ తిప్ప న్న మాట్లాడుతూ, షెడ్యూల్ కులాలకు 2.95 లక్షల నిధులు కేటాయించామని, చెబుతున్నారేకానీ వాటిని ఎక్కడా వ్యయం చేశారని ప్రశ్నించగా కమీషనర్‌మాట్లాడుతూ, బడ్జెట్ లో ఉంటే వాటిని పూర్తిగా వాట ికే కేటాయించి నట్లు భావిం చరాదన్నారు. మరో కౌన్సిలర్ అనిత మాట్లాడుతూ, కర్నాటక నాగేప ల్లి నుండి బుక్కపట్నం వెళ్ళే రహదారిలో పారిశుద్ధ్యం లోపించి ందని, రహదారి గుంతలమయం గా మారి మురికి నీరు నిల్వ ఉంటు న్నదన్నారు. దీంతో ప్రమాదాలు చోటు చేసుకుం టున్నాయని, మురికి నీరు నిల్వ ఉండడం వలన దోమలు కూడా ఉత్పత్తి అవుతున్నాయన్నారు. పా రి శుద్ధ్యంపై వార్డుకు కొంత మందినికేటా యించాలన్నారు. కార్మికులతో ఒక సారి సమావేశం అయితే తాము కూడా అందులో పాల్గొని సమస్య పరిష్కా రానికి కృషి చేస్తామన్నారు. టిడిపి కౌన్సిలర్ వెంకటరమణ మాట్లాడుతూ, గోకుల ంలో రోడ్లపైనే చెత్తాచెదారం ఉందని, డస్ట్‌బిన్‌లను ఎక్కడా ఏర్పాటు చేయలే దన్నారు. దీని పై కమీషనర్ మాట్లాడుతూ, సభ్యులకు వ్యక్తంచేసిన అంశా లను పరిశీలి ంచితగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కౌన్సిల్ సమావేశం తూతూ మం త్రంగా సాగి ఒక గంటలోపే ముగియడం విశేషం. ఈ కార్యక్రం మలో 8 మంది కౌన్సిలర్లు గైర్హాజరాయ్యరు. అధికారులు శానిటరీ ఇన్‌స్పెక్టర్ నటరాజ్, ఎఇ స్వాతి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



కౌన్సిల్‌సమావేశం దృశ్యం

# పేదలకు వరం వైఎస్ఆర్ కళ్యాణమస్తు పథకం

## ।- అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, నవంబర్ 30 ప్రభాతవార్త

.పేదలకు వరం వైఎస్ఆర్ కళ్యాణమస్తు పథకం అని అర్బ న్ ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి పేర్కొన్నారు. నగరం లోని అంబేద్కర్ నగర్‌కు చెం దిన లీలావతి మహాలక్ష్మిలకు వైఎస్ఆర్ కళ్యాణమస్తు పథకం కింద మంజూరు అయిన చెరో లక్ష చెక్కులను ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తమ నివాసంలో అంది ంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడు తూ.. తమ పిల్లలకు వివాహాలు చేసేందుకు తల్లిదండ్రులకు అనేక వ్యయ ప్రయాసాలు పడే పరిస్థితి ఉండేదన్నారు. ఆడ బిడ్డలకు తోడుగా ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన వైఎస్ఆర్ కళ్యాణమస్తు నిలుస్తోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఈ అవకాశాన్ని తల్లిదం డ్రులు సద్వినియోగం చేసుకోవాలనిసూచించారు. కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ సాకే చంద్రలేఖ, వైఎస్ఆర్‌సిపి ఎస్సీ విభాగం నగరాధ్యక్షులు సాకే కుళ్లాయిస్వామి తదితరులు పాల్గొన్నారు.



కళ్యాణమస్తు చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే అనంత

# ప్రభుత్వం మంజూరు చేసిన వాహనాలతో లబ్దిదారులు ఆర్ధికంగా ఎదగాలి - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 30 ప్రభాతవార్త

ప్రభుత్వం అందించిన వాహ నాలను సది ్వనియోగం చేసుకు ని లబ్ధిదారులు ఆర్థింగా ఎదగా లని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. గురువారం అనం తపురం కలెక్టరే ట్‌లోని ఎస్‌సి కార్పోరేషన్ తరుపున సఫాయి కర్మచారి లబ్ధిదారులకు మంజూ రు చేసిన వాహనాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ సఫాయి కర్మచారి లబ్ధిదారులు వాహనాలను ఉపయో గించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎస్‌సి కార్పోరే షన్ ఈడి పి.సారయ్య మాట్లాడుతూ ఉమ్మడి అనతంతపురం జిల్లాకు నాలుగు సెప్టిక్ ట్యాంకు వాహనాలను ప్రభుత్వం మంజూరు చేయగా, వాటిలో అనంతపురం జిల్లా కు మూడు వాహనాలు, శ్రీసత్యసాయి జిల్లాకు ఒక వాహనం మంజూరు చే యడం జరిగిందన్నారు. ఒక్కో సెప్టిక్ ట్యాంక్ వాహనం 31,67,326 రూపాయలు కాగా ప్రభుత్వం 15 లక్షల సబ్సిడీని అందించి అర్హులైన లబ్ధిదా రులకు వాహనాలు మంజూరు చేశారన్నారు. డాక్యుమెం టేషన్ ప్రక్రియ పూ ర్తి చేశాక వాహనాలను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరుగుతు ందన్నా రు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి కార్పోరేషన్ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.



వాహనదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఎం.గౌతమి

# బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి పల్లె

అమడగూరు, నవంబర్ 30 ప్రభాతవార్త

మండలంలోని మహమ్మదాబాద్ పంచాయతీ నిలువురాలిపల్లి, బావచెరువుపల్లి గ్రామాల్లో గురువారం నిర్వహించిన బాబు షూరిటీ భవిష్య త్తు గ్యారెంటీ కార్యక్రమానికి మాజీ మ ంత్రి పల్లె రఘునా థరెడ్డి ముఖ్యఅ తిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పల్లె రఘునాథరెడ్డిలు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డిదేనన్నారు. ఒకే ఒక ఛాన్స్ అంటూ తెలుగువారిని అధిక పన్నులతో నిండా ముంచేశారన్నారు. మద్యపానం పూర్తిగా నిషేధిస్తామని ఏ రాష్ట్రం లో లేని మద్యాన్ని తమ సొంత పరిశ్రమల్లో తయారు చేయించి మద్యం సేవి ంచే వారి జీవితాలతో చెలగాట మాడుతున్నారన్నారు. సహజ వనరులైన ఇసుకను అక్రమంగా తరలిస్తూ కోట్ల రూపాయలను దోచుకుం టున్నారు. తెలుగుదే శంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఏ తప్పు చేయకపోయినా అక్రమంగా అరెస్ట్ చేసి 52 రోజుల పాటు రాజ మండ్రి జైలులో పెట్టారన్నారు. ఆంధ్రప్రదేశ్ రా ష్ట్ర ప్రజలు అభివృద్ధి చెందా లంటే 2024 ఎన్నికల్లో నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాల న్నారు. 14 సంవత్సరాలు ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా సేవలు అంది ంచిన మచ్చలేని నాయకునిగా పరిపాలన చేసినందుకు చంద్రబాబును గుండె ల్లో పెట్టుకుని పూజిస్తున్నారన్నారు. ప్రజల పక్షాన ప్రతిపక్ష నాయకులు గొం తు విప్పి మాట్లాడితే వారిపై అక్రమ కేసులు పెట్టి బెదిరింపులు జైలుకు పంప డం జరుగుతున్నాయని టిడిపి నాయకులు, కార్యకర్తలను భయబ్రా ంతులకు గురిచేస్తున్న ఏ ఒక్కరిని వదిలే ప్రసక్తేలేదని 2024 ఎన్నిక ల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ముఖ్యమం త్రిగా చంద్రబా బునాయుడు మరో దఫా ఎన్నికై మనందరి జీవితాల్లో వెలుగులు నింపుతా రన్నారు. ఇతర రాష్ట్రాలకు వలసలు ప్రతి కూలికి మన రా ష్ట్రం లో పనులు కల్పిస్తారని జరగబోయే ఆరు నెలల్లో ప్రతి నాయకుడు, కార్యకర్త సైనికునిలా పనిచేస్తూ ప్రభుత్వం చేస్తున్న దౌర్జన్యాలు, దోపిడీలను అక్రమ కేసులు, పెంచిన విద్యుత్ చార్జీలు, బస్సు చార్జీలు, గ్యా స్, డీజిల్, పెట్రోల్, ఇసుక, ఇంటి పన్ను, నిత్యావసరసరుకుల పెరుగుదల గురించి ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో సోమకోటి ఆదినారాయణ, అమడగూరు కన్వీనర్ గోపాల్‌రెడ్డి, ప్రధా న కార్యదర్శి రమణ, మహిళా అధ్యక్షురాలు గాయత్రి, రైతు సంఘం అధ్య క్షులు శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌టి సెల్ అధికార ప్రతినిధి కాలేనాయక్, టిఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామాంజులనాయుడు, పుట్టపర్తి నియోజకవర్గం మహిళా ఉపాధ్యక్షురాలు ఆర్ఎంపి డాక్టర్ గీతాంజలి, కార్యదర్శి టైలర్ రామాంజులు, బొట్టు సుధాకర్, రాజారెడ్డి, ఒంటూరు ఆదినారా యణరెడ్డి, బోడెప్ప, కుమార్‌రెడ్డి, తెలుగుయువత కృష్ణారెడ్డి, రాజు, భాస్కర్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, బాష, కుమ్మర రెడ్డప్ప, ప్రసాద్, ఆర్ఎంపి డాక్టర్ రవి, మూర్తి రెడ్డప్ప, చాంద్‌బాష, నాగరాజు, శీనా, రవి, భాస్కర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, జనా ర్ధన్‌రెడ్డి, టిడిపి నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి పల్లె



టిడిపి మేనిఫెస్టో అందచేస్తున్న పల్లె

# తేదేపా అధికారంలోకి రాగానే నగరానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ

## - రాష్ట్రంలో పోలీస్ రాజ్యం - 43వ వార్డులో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ - మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి

అనంతపురం అర్బన్, నవంబర్ 30 ప్రభాతవార్త

తేదేపా అధికారంలోకి రాగానే నగరానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తీసు కొస్తామని మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి పేర్కొ న్నారు. గురువారం నగరంలోని 43వ వార్డులో బాబు షూరిటీ భవిష్య త్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిళలు ఈ కార్యక్ర మంలో పాల్గొన్నారు. మాజీ కార్పోరేటర్ వడ్డే సరళ ఆధ్వర్య ంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రజావేదికలో మాజీ శాసన సభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి మాట్లా డుతూ.. రాష్ట్రంలో పోలీసు రాజ్యం నడుస్తోందని, అధికారం శాశ్వ తం కాదని, పోలీసులు అధికా రులు గుర్తించుకోవాలన్నారు. అనంత అభివృద్ధి గత తెలు గుదేశం ప్రభుత్వంలోనే సాధ్యమైందని, వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపిం చాలని నగరాన్ని మరింత అభివృద్ధి చేసి క్లీన్ అండ్‌గ్రీన్ సిటీగా రూపుదిద్దుతామన్నారు. బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్ర మం లో భాగంగా అధజకారంలోకి రాగానే తల్లికి వందనం పేరుతో మీ ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్క ఏడాదికి 15 వేల రూపాయలు, ఆడబిడ్డ నిధి నుంచి 18 ఏళ్లు నిండిన ప్రతి స్త్రీకి నెలకు 1500, దీపం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిం డర్‌లు, మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, 20 లక్షల మంది యువ తకు ఉపాధి, నిరు ద్యోగులకు యువ గళం నిధి నుంచి నెలకు 3వేల నిరుద్యోగ భృతి, ప్రతి రైతుకు ఏటా 20వేల ఆర్థిక సాయం, ఇంటింటికీ మంచి నీరు పథకంకింద ప్రతి ఇంటికి రక్షిత తాగునీటి కుళాయి కనెక్షన్, పేదలను సంపన్నులు చేయడానికి ప్రత్యేక పథక రూపకల్పన గురించి ప్రజలకు వివరించారు. అనంతరం 20 మంది వైసీపీ కార్యకర్తలు టిడిపిలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆ హ్వానించారు. కార్యక్రమంలో దేవుళ్ల మురళీ, బోయ మూర్తి, సరిపూటి రమ ణ, మల్లికార్జున, అజీజ్, ఇమ్రాన్, ముభారక్, జెఎం బాషా, కడియాల కొం డ, తెలుగు మహిళలు విజయశ్రీరెడ్డి, శరీనా తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అర్బన్ మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి



కార్యక్రమానికి హాజరైన దృశ్యం

# ఎండిన శెనగ పంట... సర్కారు రికార్డుల్లో లేదంట.. మాజీ మంత్రి కాలవ విమర్శ

కణేకల్లు, నవంబర్ 30 ప్రభాతవార్త:

అనంతపురం జిల్లాలో ఖరీఫ్ పంటలఉ దెబ్బతిని అప్పులపాలైన రైతులకు రబీ సేద్యం కూడా చేదు అనుభవాన్నే మిగిల్చిందని మాజీ మంత్రి, టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఆయన మండలంలోని మాల్యం గ్రామంలో టిడిపి నాయకులు, రైతులతో కలిసి ఎండిపోతఉన్న పప్పుశెనగ పంటను క్షేత్రస్థాయిలో పరిశీలి ంచారు. పంట దిగుబడులు లేక పెట్టుబడులు రాక తీవ్ర ఆందోళన మధ్య సగటు రైతు జీవనం దుర్భరంగా మారిందన్నారు. మాల్యం గ్రామానికి చెందిన శివరాజు అనే రైతు తనకున్న 17ఎకరాల్లో పప్పుశెనగ పంట పెట్టి, తీవ్రంగా నష్టపోయానని కాలవతో తన భాధను వ్యక్తం చేశారు. తాను పెట్టిన పంట వివరాలను ప్రభుత్వ అధికారులు ఇంతవరకు రికార్డు కూడా చేయలే దన్నారు. ఏ రైతు ఎంత విస్తీర్ణంలో ఏ పంటలఉ పెట్టాడో ప్రభుత్వ అధికా రులు నమోదు చేయకపోతే నష్టపోయిన రైతులకు పంట నష్టపరి హారం ఎలా అందుతుందని ముఖ్య మంత్రిని, వ్యవసాయ శాఖ మంత్రిని కాలవ సూటిగా ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో పంట నష్టపోతే తనకు రూ. 2.50 లక్షలు పంటల భీమా పరిహారం అందిందని సదరఉ రైతు కాల వకు గుర్తు చేశారు. నాలుగేళ్లలో మూడుసార్లు అకాల వర్షాలతో పంటలు నష్టపో యార ని కాలవ పేర్కొన్నారు. శెనగ పంట ఇ-కాఫ్‌బుకింగ్ ఇంతవరకు ఎందు కు ప్రారంభించలేదని అధికారులను నిలదీశారు. ఎమ్మెల్యే కాపు రామచం ద్రారె డ్డి ఎండిపోయిన పంట పొలా లను క్షేత్రస్థాయిలో ఎందుకు పరిశీలన చేయ డం లేదో చెప్పాలన్నారు. కనీసం రైతులు ఎటువంటి పంటలు పెట్టారో కూడా ఎమ్మె ల్యేకి అవగాహన లేకపోవడం భాధ్యతారహిత్య మన్నారు. వారంలోపు ఈ క్రాప్ బుకింగ్ ప్రారంభించకపోతే తాను రైతు లందర్ని ఏకంచేసి కణేకల్లు తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసనకు కూర్చొంటానని ఆయ న హెచ్చరించారు. కణేకల్లు మండలంలోనే సుమారఉ 14వేల ఎకరాల్లో దెబ్బతిన్న పప్పుశెనగ రైతులకు ప్రభుత్వం భరోసా కల్పించడానికి ముందుకు రావాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు 60వేల ఎకరా ల పైచిలుకు పంటలకు నష్టం జరిగినా ప్రభుత్వం ఎందుకు మెలుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లాలేప్ప, సర్పంచ్ జయరాంచౌదరి, ఎంపిటిసి నరేంద్ర చౌదరి, ఆది, అశోక్‌గౌడ, శరభనగౌడ, పాటిల్ యువరాజ్, కలేకుర్తి సుదర్శన్, మాల్యం క్రిష్ణ, యువత నాగరాజు, ఆంజి తదితరులు పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి కాలవ

# నిందితులకు శిక్షపడేలా కేసులను త్వరితగతిన ఛేధించండి - ఎస్‌పి

పుట్టపర్తి, నవంబర్ 30, ప్రభాతవార్త

ముఖ్యమైన కేసులలో పురోగతి సాధించి నిందితులకు కఠిన శిక్షపడేలా కేసులలో విచారణను త్వరితగతిన పూర్తి చేయాలని శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు నేలవారి నేరసమీక్షలో భాగ ంగా జూమ్ కన్ఫరెన్స్ నిర్వహించారు. రాబోవు ఎన్నికలను దృష్టిలో పెట్టు కొని ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, దర్యాప్తులో ఉన్న సాధారణ, తీవ్రమైన కేసులు, ప్రాపర్టీ కేసులు, ఫోక్సో యాక్ట్, గ్రేవ్, నాన్‌గ్రేవ్ కేసులు, గంజాయి, మిస్సింగ్, తదితర కేసుల్లో దర్యాప్తు తీరుతెన్నులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులోను త్వరితగతిన దర్యాప్తు చేయాలని, ముద్దాయిలపై విచా రణ వేగవంతం చేయాలన్నారు. రౌడీషీటర్లు, కబ్జానే రాలకు పాల్పడిన కేసు లు, గంజాయి అక్రమరవాణ, తదితర ముఖ్య కేసుల పై అధికారులు త్వరిత గతిన చర్యలు తీసుకొని కోర్టులోనేరాభియోగ పత్రం సమర్పించడంతో పాటు, సంబంధిత పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సమన్వయం చేసుకొని నిర్ణీత సమయ ంలో నిందితులకు శిక్షపడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో అపరిచిత వ్యక్తుల కదలికలపై దృష్టి పెట్టాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు నేషనల్, స్టేట్ హైవేల యం దు మొబైల్ వాహనాలతో ట్రాఫిక్ క్రమబద్ధీ కరించి రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా చూడా ల న్నారు. మద్యంసేవి ంచి వాహ నాలు నడిపేవారు, హెల్మేట్ ధరించని వారిపై కేసులు నమోదు చేయాలన్నా రు. సైబర్ క్రైమ్ జరిగే నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పిం చాలని, పాత నేరస్తుల కదలి కలపై నిఘా పెట్టి నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదు దారులతో స్నేహపూ ర్వకంగా మెలగాలని, మహిళలు, చిన్నారులు, సంబంధించిన పిటి షన్లపై తక్షణమే స్పందించాలన్నారు. ఈ సమా వేశంలో అదనపు ఎస్‌పి ఎన్.విష్ణు, ఎస్‌బి సిఐ రవీం ద్రారెడ్డి, డిసిఆర్‌బి సిఐ శ్రీహర్ష, సతీష్‌బాబు, లీగల్ అడ్వైజ ర్ సాయినాథ్‌రెడ్డి తది తరులు పాల్గొన్నారు.



జూమ్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

# శివాలయంలో ఘనంగా లక్ష బిల్వార్చన

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 30 ప్రభాతవార్త

పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన పురాతన శ్రీబుగ్గరామ లింగేశ్వ రస్వామికి గురువారం లక్ష బిల్వాలతో అర్చన చేశారు. కార్తీకమాసం ఆరుద్రన క్షత్రం పురస్కరిం చుకుని ఉదయం అర్చకులు చంద్రశేఖ ర్‌శర్మ, నందుస్వా మి, రావ ుకృష్ణశ ర్మలు గణపతిపూజ, పుణ్యాహవా చనము, మహాన్యాస పారాయణము, శ్రీబుగ్గరా మలింగేశ ్వరస్వామికి ఏకవార రుద్రా భిషేకము, పంచ ామృతాభిషే కము నిర్వహిం చారు. అనంతరం స్వామివారికి లక్ష బిల్వాలతో అర్చన చేశారు. స్వామివా రికి నిర్వహి ంచిన దశవిధహారతులు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అలాగే శ్రీరాజరా జేశ్వరిదేవి అమ్మవారికి అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, తేజ స్వామి, గంగాధర్‌శర్మలు కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారా మలక్ష్మణ ఆంజనే యస్వామికి, నవగ్రహాలకు శంకరయ్యశర్మ, గిరి శర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు, శివస్వా ములు, అయ్యప్పస ్వాములు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవా రిని దర్శించుకు న్నారు. హాజరైన భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమ ంలో ఆలయ కమిటీ ఛైర్మన్ పివిఎస్ ఆంజనేయులు, సభ్యులు రమేష్, అంబటి రాఘవేంద్రారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.



శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామిని లక్ష బిల్వాలతో అలంకరించిన దృశ్యం

# జెఏసి సైకిల్ జాతను జయప్రదం చేయండి

పుట్టపర్తిటౌన్, నవంబర్ 30, ప్రభాతవార్త : విద్యారంగ సమ స్యల పరిష్కారానికి విద్యార్థి సంఘాల జెఏసి ఆధ్వర్యంలో జరు గుతున్న జిల్లా వ్యాప్త సైకిల్ జాత ను జయప్రదం చేయాలని విద్యార్థి సంఘాలు కోరాయి. గురువారం మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా సైకిల్ జాతకు సంబంధించిన గోడపత్రికలను విడు దల చేశారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థి సంఘాలు కోరుతున్న న్యాయమైన సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వా నిదేనన్నారు. జెఏసి నాయకులు మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా డిసెంబర్ 4వ తేది నుండి విద్యారంగం సమస్యల పరిష్కారానికి జెఏసి ఆధ్వర్యంలో సైకిల్ జాత చేపడుతున్నామని, ముఖ్యంగా సాంఘిక,సంక్షేమ, ఎస్‌సి, ఎస్‌టి, బిసి, వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కనీస మౌళిక సదుపాయాలు కూడా లేని పరిస్థితుల్లో ఎస్ సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ వసతి గృహాలు ఉన్నాయని, ఎన్నికల ముం దు ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి విద్యారంగానికి పెద్దపీట వేస్తామని హామీ ఇచ్చి పట్టించుకోలేదని విమర్శించారు. జిల్లా వ్యాప్తంగా చేపట్టిన ఈ సైకిల్ జాతలో విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎ జిల్లా అధ్యక్షులు నరసింహా, ఎఐఎస్‌బి జిల్లా అధ్యక్షులు పోతులయ్య, ఆర్ఎస్‌వైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు అరుణ్ కుమా ర్, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి నరింజన్ యాదవ్, నాయకులు రంజిత్, సుబహాన్, రవి, కుళ్ళాయప్ప, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లను విడుదల చేస్తున్న మాజీ మంత్రి పల్లె, విద్యార్థి సంఘాల నాయకులు

03ATP30_03ATP30.qxd 30-11-2023 PM 11:10 Page 1



## ఆహార సంబంధిత వ్యాధులపై అవగాహన కార్యక్రమం




ఆహార సంబంధిత వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న దృశ్యాలు

అనంతపురం, నవంబర్ 30 ప్రభాతవార్త బ్యూరో

రాఘవేంద్ర ఇన్స్‌ట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్, అనంతపురం, ఎన్ఎస్ఎస్-రెండవ డివిజన్, ఆర్ఐపిఇఆర్ కందుకూరులోని ప్రభుత్వ పాఠశాలలో వుయ్ ఆర్ విత్ యు అనే స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఆహార సంబంధిత వ్యాధులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిది: గా పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ దినకర్ హాజరయ్యారు. అపరి శుభ్ర మైన, కలుషిత ఆహారం తీసుకోవడం వల్ల వచ్చే వ్యాధులు, రోగాల లక్షణాలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రోజూ పాటించాల్సిన ఆహార నియమాలు, పరిశుభ్రత అలవాట్లు మంచి ఆహారం వల్ల కలిగే ప్రయోజనాలు, తదితర అంశాలను డాక్టర్ దినకర్ వివరించారు. ఫార్మాడి నాలుగో సంవత్సరం విద్యార్థులు చేతుల పరిశుభ్రత ఎలా చేయాలో పిల్లలకు వివరించారు. ఈ విషయాలపై ఆసక్తి పెంచేందుకు చిన్నారులతో చేతుల ఆట లు నిర్వహిఁచారు. జిల్లా ఎకో-ఎస్‌డిజి ఛాలెంజ్- 20 23లో భాగంగా ఈ కార్యక్రమాన్ని రిపెర్ ఉపాధ్యాయులు బి.సాహితీ, వై.శ్రా వణి, కె.అంజిలి, జి.వైష్ణవి, ఎస్.త్రివేణి, ఫార్మాడి నాలుగో సంవత్సరం విద్యార్థులు నిర్వహించారు.

## బెస్త అంకన్న మరణం టీడీపీ తీరని లోటు



మృతుడు బెస్త అంకన్నకు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

శింగనమల, నవంబర్ 30 ప్రభాతవార్త

మండల పరిధిలోని గుమ్మేపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త బెస్త అంకన్న అకాల మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటని, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు పేర్కొన్నారు. బెస్త అంకన్న మరణ వార్త విని గుమ్మేపల్లి గ్రామానికివెళ్లి ఆయన పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనంతరం దహన సంస్కార ఖర్చులకు రూ.10వేలు అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు దాసరి గంగాధర్, మాజీ ఎంపిటిసి కుళ్లాయప్ప, టిఎన్ఎస్ఎఫ్ బండి పరుశురామ్, బిసి సెల్ బండి పరుశురామ్, నారాయణ స్వామి, దండు ప్రకాష్, రంగస్వామి, శివ, నారాయణ, సోము తదితరులు పాల్గొన్నారు.

## జగ్గుల ప్రకాష్.. ఘన నివాళులు



కీ.శే. జగ్గుల ప్రకాష్ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 30 ప్రభాతవార్త

కీ.శే. జగ్గుల ప్రకాష్ చిత్రపటానికి విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న, స్మామ్రాట్ మధులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఎమ్మార్పిఎస్ ఉద్యమంలో కీలకంగా పని చేసి అమరుడైన కీ.శే.జగ్గుల ప్రకాష్ నాలుగో వర్ధంతి సందర్భంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మాట్లాడు తూ.. ఎమ్మార్పిఎస్ ఉద్యమంలో ఏబిసిడి వర్గీకరణ కోసం తన జాతికి జరుగుతున్న అన్యాయాలపై ఎప్పటికప్పుడు ఎదిరిస్తూ ఎన్నో ఉద్యమాలు చేశాడని, నేడు మన మధ్య లేకున్నా ఆయన ఆశయాలు కొనసాగుతూనే ఉంటాయని అటువంటి అమరుడికి ఈ రోజు ఇలా నివాళులు అర్పిస్తున్నా మంటే ఆయన చేసిన కృషి గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో కీ.శే.జగ్గుల ప్రకాష్ సతీమణి ఎమ్మార్పిఎస్ జిల్లా మహిళ అధ్యక్షురాలు స్వతంత్రకుమారి, విహెచ్‌పిఎస్ నాయకులు జానకిరాముడు, విహెచ్‌పిఎస్ మహిళ అధ్యక్షురాలు జయమ్మ, సర్పాన్ని నాగలింగ, గుడిసె రామాంజినేయులు, వారి కుటుంబ సభ్యులు రాజు, సూపియ కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ సంకల్ప యాత్ర స్థల పరిశీలన
### - డిపిఓ ప్రభాకర్‌రావు



సభా స్థలిని పరిశీలిస్తున్న డిపిఓ ప్రభాకర్ రావు

శింగనమల, నవంబర్ 30 ప్రభాతవార్త

దేశ వ్యాప్తంగా ప్రారంభమైన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర శింగనమల మండలంలో ఆకులేడు గ్రామంలో 5వ తేది ప్రారంభం అవుతుందని డిపిఓ ప్రభాకర్‌రావు తెలిపారు. 7వ తేది మండల కేంద్రంలో జరుగుతుందని కావున ఆత్మారామస్వామి దేవాలయం ఆవరణంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర చేపడుతామన్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర బృందం వస్తుందన్నారు. ఇంత వరకు కేంద్ర ప్రభుత్వం అమలు జరిపిన సంక్షేమ పథకాలను వివరిస్తూ అర్హులు ఎవరైనా ఉంటే మరోసారి వారికి అవకాశం కల్పిస్తుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్యాస్ కనెక్షన్, రేషన్‌కార్డు, లాంటి మొత్తం 14 రకాల పథకాలకు సంబంధించి ప్రజలకు అవగాహన కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నిర్మలాకుమారి, ఎంఇఓ-2 శివప్రసాద్, పంచాయితీ కార్యదర్శి ఓబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో సబ్సిడి చేప పిల్లలు వదిలిన ఎంపిడిఓ



శింగనమల చెరువులో చేప పిల్లలు వదులుతున్న దృశ్యం



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

శింగనమల, నవంబర్ 30 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీ రంగరాయల చెరువులో గురువారం ప్రధాన మంత్రి మత్స్య సంపద కార్యక్రమం కింద సబ్సిడి చేప పిల్లలు వదిలారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిడిఓ నిర్మలాకుమారి, ఎఫ్‌డిఓ పక్కీరయ్యలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు 77వేల చేప పిల్లలు చెరువులోకి వదిలారు. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద 40 శాతం రాయితీతో గతంలో 2 లక్షలు వదిలామని, నేడు 77వేలు వదిలినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్య సంఘం అధ్యక్షులు బెస్త వెంకటనారాయణ, కార్యదర్శి పాపారాయుడు, సచివాలయ ఉద్యోగి సుధాకర్, మత్స్యకారులు పాల్గొన్నారు.

## కురుబ నాగార్జునది ప్రభుత్వ హత్యే
### - మండల టిడిపి కురుబ నాయకులు



పత్రికా సమావేశంలో మాట్లాడుతున్న కురుబ నాయకులు

శింగనమల, నవంబర్ 30 ప్రభాతవార్త

నియోజకవర్గ పరిధిలోని యల్లనూరు మండలం, మేడికుర్తి గ్రామంలో పొలం తగాదా విషయంలో కురుబ నాగార్జునను అతి కిరాతకంగా హత్య చేయడాన్ని మండల కురువ సంఘం నాయకులు తీవ్రంగా ఖండించారు. హత్యకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని, రూ.50 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియో ప్రకటించాలని టిడిపి తరపున డిమాండ్ చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి బిసి సెల్ రాష్ట్రప్రధాన కార్యదర్శి గంజె నాగరాజు, బిసి సెల్ జిల్లా అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య, టిఎన్‌టియుసి రాష్ట్ర అధికార ప్రతినిధి బ్యాళ్ల నాగేంద్ర, చెంద్రాయుడు, లోలూరు నారాయణ స్వామి, గుమ్మేపల్లి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## కర్పట్లపల్లి కాంప్లెక్స్ స్థాయి శిక్షణ కార్యక్రమం పరిశీలన..



విద్యార్థుల కోసం రూపొందించిన కరదీపికను విడుదల చేస్తున్న దృశ్యం

కూడేరు, నవంబర్ 30 ప్రభాతవార్త

కూడేరు మండల పరిధిలోని కరుట్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు జరుగుతున్న కాంప్లెక్స్ స్థాయి సమావేశాన్ని మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్ పరిశీలించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. పాఠశాల స్థాయిలో ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు తమ నైపుణ్యాన్ని మెరుగు పర్చుకోవాలని వృత్తి విద్యలో భాగంగా నూతనంగా వచ్చే పద్ధతులను ఎప్పకటిప్పుడు నేర్చుకోవాలని అన్నారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆంజినేయులు మాట్లాడుతూ.. ప్రతినెల కాంప్లెక్స్ సమావేశాలలో ఉపాధ్యాయుల నూతన ఒరవడిని సృష్టించుకుని వృత్తిలో నైపుణ్యం పరమైన శిక్షణ పొందడం జరుగుతుందని అన్నారు .కార్యక్రమంలో సిద్దన్న, తిమ్మరాజు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ వెంకటరమణ, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నాగేంద్ర కుటుంబానికి అండగా ఉంటాం
### - టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ



నాగేంద్ర కుటుంబ సభ్యులను ఓదార్చుతున్న బండారు శ్రావణిశ్రీ

శింగనమల, నవంబర్ 30 ప్రభాతవార్త

నియోజకవర్గ పరిధిలోని గార్లదిన్నె మండలం కేశాపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు నాగేంద్ర రోడ్డుప్రమాదంలో మరణించడంతో విషయం తెలుసుకున్న టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు వెళ్లి నాగేంద్ర మృతదేహానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని, తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## గుర్తు తెలియని యువకుడి దారుణ హత్య



యువకుడి మృతదేహం

శింగనమల, నవంబర్ 30 ప్రభాతవార్త

మండల పరిధిలోని మరువ కొమ్మక్రాస్ వద్ద ఏర్పాటు చేసిన బస్సు షెల్టర్‌లో బుధవారం రాత్రి గుర్తు తెలియని యువకుడిని దారుణంగా హత్య చేశారు. గురువారం ఉదయం కొందరు మత్స్యకారులు అటువైపు వెళ్తుండగా ఇది గమనించి వెంటనే పోలీసులకు తెలియజేశారు. వెంటనే ఎస్ఐ అన్సార్‌బాషా, ఎఎస్ఐ చితంబరప్ప సంఘటన స్థలాన్ని సందర్శించి వివరాలను సేకరించారు. మృతుని మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే



సిఎం సహాయ నిధి చెక్కులను అందజేస్తున్న దృశ్యం

రాప్తాడు, నవంబర్ 30 ప్రభాతవార్త

అనారోగ్యం భారిన పడి పలు ప్రైవేట్ ఆసుపత్రులలో వైద్య చికిత్సలు పొందిన రాప్తాడు నియోజకవర్గానికి చెందిన 12 మంది బాధితులకు సుమారుగా రూ.11 లక్షల విలువగల సిఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం మండల కేంద్రంలో రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి చేతులు మీదుగా అందజేశారు.

## టిఎన్‌టియుసి అధికార ప్రతినిధిగా నిట్టూరు శివాజీ



నియామక పత్రం అందుకుంటున్న దృశ్యం

శింగనమల, నవంబర్ 30 ప్రభాతవార్త

అనంతపురం తెలుగుదేశం పార్టీ టిఎన్‌టియుసి అధికార ప్రతినిధిగా అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి చెందిన నిట్టూరు శివాజీ ఎన్నికైనట్లు అనంతపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్ వైకుంఠం ప్రభాకర్ చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన నియామక పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి, టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు పోతుల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## 3వ అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 30 ప్రభాతవార్త

ఈ నెల 3న 64వ అంతర్జా తీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని (దివ్యాంగులు) పురస్కరించుకుని జిల్లా స్థాయిలో ఉదయం 10 గంటలకు ఎస్ఎస్‌బి ఎన్‌లో నిర్వహిస్తున్నట్లు విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు రసూల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఉమ్మడి అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలోని (దివ్యాంగులు) అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరడమైంది.

## ఓపెన్ యూపనివర్సిటీ సెమిస్టర్ తరగతులు ప్రారంభం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 30 ప్రభాతవార్త

అనంతపురంలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఓ పెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండు సంవత్సర డిగ్రీ మూడవ సెమిస్టర్ తరగతులు (గ్రూప్ సబ్జెక్ట్) డిసెంబర్ 3 నుంచి ప్రారంభం అవుతాయని, పి.జి మొదటి, రెండవ సంవత్సరాల స్పెల్-2, డిప్లమో పరీక్షలను డిసెంబర్ 11వ తేదిలోపు చెల్లించాలని, జనవరి 27 పరీక్షలు నుంచి ప్రారంభం అవుతాయని అధ్యయన కేంద్రం కో-ఆర్డినేటర్ డా.ఎ.శేషారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాకలు సెల్ నెంబర్ 7382929602ను సంప్రదించాలని కోరారు.

## 11, 12న జిల్లా స్థాయి కళా ఉత్సవ్‌పోటీలు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 30 ప్రభాతవార్త

.డిసెంబర్ 11, 12 తేదీల్లో రెండు రోజులపాటు ఉమ్మడి అనంతపురం జిల్లా స్థాయి కళా ఉత్సవ్ పోటీలు నిర్వహించనున్నట్లు ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణా సంస్థ బుక్కపట్నం కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్.రామకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఎయిడెడ్‌ప్రైవేట్ పాఠశాలలు, కెజిబివిలు, ఏపి మోడల్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలో 9, 10వ తరగతి, ఇంటర్ చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడానికి అవకాశం ఉన్నట్లు తెలియజేశారు. ఒక విద్యా సంస్థ నుంచి ఒక్కొక్క కళారూపంలో బాలురు, బాలికలు విడివిడిగా పాల్గొనాలని తెలియజేశారు. అదే విధంగా గత సంవత్సరం ఎవరైతే పోటీలలో పాల్గొన్న, ప్రథమ, ద్వితీ య, తృతీయ బహుమతులు గెలుపొందిన వారు ఈ సంవత్సరం అనర్హులని తెలియజేశారు. ఈ పోటీలలో పాల్గొనలేని వారికి అవసరమయ్యే సామాగ్రిని వారు తెచ్చుకోవాలని తెలియజేశారు. ఆసక్తి గలవారు అధ్యా పకులు డా.పి.లక్ష్మీనారాయణ 9440944737, డా.ఇ.సురేష్‌బాబు, 9440513218లను సంప్రదించాలని కోరారు.

## కాంప్లెక్స్ గదులకు వేలం పాట నిర్వహిస్తారా.. లేక షరా.. మామూలేనా..?



వ్యాపరస్థులతో మాట్లాడుతున్న పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్.

పామిడి, నవంబర్ 30 ప్రభాతార్త

పామిడి గ్రామపంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్ గదుల అద్దె కాలపరిమితి ముగిసింది. గ్రామపంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ షాపింగ్ కాంప్లెక్స్ గదుల్లో వ్యాపారాలను కొనసాగిస్తున్న వారిని గురువారం తన చాంబర్‌కు పిలిపించుకుని చర్చలు జరిపారు. మీరు వ్యాపారాలను కొనసాగిస్తున్న పంచా యతీ షాపింగ్ కాంప్లెక్స్ గదుల అద్దె కాలపరిమితి ముగిసిందని అందువల్ల మీకు నోటీసులను జారీ చేస్తూ త్వరలోనే వేలం పాటను నిర్వహిస్తామని తెలియజేశారు. ఇదివరకు నగరపంచాయతీలో మీరు కొన్నేళ్ళుగా షాపింగ్ కాంప్లెక్స్ గదుల్లో అద్దెకు ఉంటూ కాలపరిమితి ముగిసిన తరువాత తిరిగి రెన్యువల్ చేసుకున్నారని గుర్తు చేస్తూ కానీ ఇప్పుడు గ్రామపంచాయతీగా రూపాంతరం చెంది కొన్నేళ్ళు గడుస్తున్న నేపద్యంలో గ్రామపంచాయతీకి ఆదాయ వనరులను పెంచుకోవటంలో బాగంగా నిభందనలను అనుసరించి ప్రస్తుతం వేలం పాటను నిర్వహించాలని ఉన్నతాధికారుల నుంది ఆదేశాలు వచ్చాయన్నారు. ఈక్రమంలో వ్యాపారస్థులు మాట్లాడుతూ తాము కొన్నేళ్ళ నుండి షాపింగ్ కాంప్లెక్స్ గదుల్లో వ్యాపారాలను నిర్వహించుకుంటూ జీవనం సాగిస్తున్నామని ఇప్పుడు ఉన్న ఫలంగా నోటీసులను జారీ చేసి వేలం పాటను నిర్వహిస్తామంటే మేమంతా రోడ్డున పడాల్సిన దుస్థితి నెలకొంటుందని అందువల్ల మా జీవనోపాదికి ఇబ్బందులు తలెత్తకుండా తిరిగి యథావి ధిగా కొనసాగిస్తూ రెన్య వల్ చేయాలని కోరారు. దీంతో స్పందించిన పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ మీ సమస్యను ఉన్న తాధికారుల దృష్టికి తీసుకెళ్ళి పంచాయతీరాజ్ చట్టాన్ని అనుసరించి వారి ఆదేశాల మేరకు ముందుకెళ్తామని తెలియజేశారు. ఇదిలావుండగా గ్రామపం చాయతీ షాపింగ్ కాంప్లెక్స్ గదుల అద్దె కాలపరిమితి ముగియగా అధికారులు వేలం పాట నిర్వహిస్తారా.. లేక షరా.. మామూ లేనా.. అంటూ వ్యవహరిస్తారా.. అన్నది వేచిచూడాల్సిందే.

## పేదల జీవితాల్లో మరిన్ని వెలుగులు నిండాలంటే సిఎంగా జగనన్నే కొనసాగాలి
### - వై ఏపి నీడ్స్ జగన్‌లో రూరల్ మండల వైఎస్ఆర్‌సిపి ప్రజాప్రతినిధులు



కక్కలపల్లిలో ఏపికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో నాయకులు

అనంతపురం, నవంబర్ 30 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి రెండు వైఎస్సాఆర్‌సిపితోనే సాధ్యమని రూరల్ మండల ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. గురువారం అనంత రూరల్ మండలం కక్కలపల్లి గ్రామంలో వై ఏపి నీడ్స్ జగన్ అనే కార్యక్రమం నాయకులు నిర్వహించి వైఎస్సాఆర్‌సిపి జెండాను ఎగరవేశారు.అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల జీవితాల్లో మరిన్ని వెలుగులు నిండా లంటే మరోసారి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థ ఏర్పాటు ద్వారా4 లక్షల ఉద్యోగాలు భర్తీ చేసి జగన్‌మోహన్‌రెడ్డి యువతకు అండగా నిలిచారన్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేసి తన విశ్వసనీయత ఏమిటో జగన్‌మోహన్‌రెడ్డి చూపారన్నారు.కుల,మత,పార్టీలు చూడకుండా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత తమ ప్రభుత్వానిదేన్నారు. గతంలో టిడిపి పాలనలో చంద్రబాబునాయుడు చేసిన మోసాలు మాత్రమే మనకు సాక్ష్యంగా నిలుస్తున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో బిసి నాయకులు ధనుంజయ యాదవ్,మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ నాగేశ్వరరెడ్డి, వైఎస్ ఎంపిపి చియ్యేడు కృష్ణరెడ్డి,కన్వీనర్ గోవింద రెడ్డి, జెడ్పిటిసి చంద్రకుమార్, సర్పంచ్ గాండ్ల క్రిష్ణయ్య, చియ్యేడు సర్పంచ్ గంగాధ ర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు,నాయకులు నీరుగంటి నారాయణరెడ్డి, ఉప్పరపల్లి శ్రీనివాసులు,బయన్న,ఉప సర్పంచ్ బండి రమేష్,పంచా యితీ కార్యదర్శి నరసింహరెడ్డి,అధిక సంఖ్యలో స్థానిక నాయకులు,కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సాఆర్‌సిపి పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమం
### పేదల జీవితాల్లో మరిన్ని వెలుగులు నిండాలంటే సిఎంగా జగనన్నే కొనసాగాలి - వై ఏపి నీడ్స్ జగన్‌లో జెసిఎస్ కన్వీనర్ ఆలమూరు శ్రీనివాసరెడ్డి,సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్



ఏపికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహిస్తున్న నాయకులు

అనంతపురం, నవంబర్ 30 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్రంలో వైఎస్సాఆర్‌సిపి పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు చేరయాని జెసిఎస్ కన్వీనర్ ఆలమూరు శ్రీనివాసరెడ్డి,సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్ పేర్కొన్నారు.గురువారం అనంత రూరల్ మండలం రుద్రంపేట సచివాలయం2లో వై ఏపి నీడ్స్ జగన్ అనే కార్యక్ర మం నాయకులు నిర్వహించి వైఎస్సాఆర్‌సిపి జెండాను ఎగరవేశారు. అనం తరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల జీవితాల్లో మరిన్ని వెలుగులు నిండాలంటే మరోసారి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థ ఏర్పాటు ద్వారా4 లక్షల ఉద్యోగాలు భర్తీ చేసి జగన్‌మోహన్‌రెడ్డి యువతకు అండగా నిలిచారన్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేసి తన విశ్వసనీయత ఏమిటో జగన్‌మోహన్‌రెడ్డి చూపారన్నారు. కుల,మత,పార్టీలు చూడకుండా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత తమ ప్రభుత్వానిదేన్నారు. గతంలో టిడిపి పాలనలో చంద్ర బాబునాయుడు చేసిన మోసాలు మాత్రమే మనకు సాక్ష్యంగా నిలుస్తున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి హిదయతుల్లా, ఎంపిటిసిలు నారాయణమ్మ, మహబూబ్‌బీ సాధిక్,కన్వీనర్ హుసేన్, మహిళా విభాగం నగర అధ్యక్షురాలు కృష్ణవేణి, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, కుల్లాయప్ప, గోవిందరెడ్డి, నవీన్, రామ్మూర్తి, రామచంద్రారెడ్డి, సం జీవరాయుడు, రాజ రత్నం, రాఘవరెడ్డి, పురుషోత్తం, నారాయ ణరెడ్డి,వడ్డే సుధాకర్, రాజునా యక్, నాగరాజు, అక్కులప్ప,వెంకటేష్ నాయక్, విజయ్ కుమార్, వెంకటేష్, వెంకటరాముడు, పద్మావతి, సాయిప్రవల్లిక, అక్కమ్మ, లక్ష్మి, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్టేట్ లెవెల్‌లో బహుమతులు సాధించిన విద్యార్థులు



బహుమతులను సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న ఏజీఎం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 30 ప్రభాతవార్త

నగరంలోని హౌసింగ్ బోర్డులో ఉన్న ఏటిపి-8లో స్కూల్ గేమ్ ఫెడరేషన్‌లో విద్యార్థులు స్టేట్ లెవెల్‌లో బహుమతులు సాధించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాలల ఏజియం సుబ్బారెడ్డి పాల్గొని ఏటిపి-8లోని విద్యార్థులు లేహత్ 2క్లాస్ అనిష్ 5 క్లాస్ రాష్ట్రస్థాయి సేటింగ్‌లో ప్రథమ స్థానం గీతిక 10వ క్లాస్ ఫెన్ సింగ్‌లో రాష్ట్రస్థాయిలో బహుమతులు సాధించిన విద్యార్థులను అభినందించారు. అలాగే ఈ విద్యార్థులు జాతీయ స్థాయిలో ఎనికై ఆ పోటీలలో పాల్గొనడం ఎంతో ఆనందకరమని మెచ్చుకున్నారు. ఈ విద్యార్థులు ఈ విజయాల సాధించడం వెనుక తల్లిదండ్రులు కృషి శ్రమ ఎంతో ఉందని తెలియజేశారు. ఇంకా అనేక మంది విద్యార్థులు ఇలాంటి పోటీలలో పాల్గొని మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నేత్రావతి డీన్ అరున్ కిరణ్ సి.బ్యాచ్ ఇన్‌చార్జ్ గంగాధర్, జోనల్ కోఆర్డినేటర్ తిరు మలేశ్వర్, పూజ, సవిత ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జ్‌లు దేవికృప పిఈటి శివ, సువా సిని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అయ్యప్పలకు అన్నదానం మహాభాగ్యం
### - రూ.50వేలు విరాళం అందించిన తోపుదుర్తిచంద్రశేఖర్‌రెడ్డి



విరాళం అందజేస్తున్న దృశ్యం

రాప్తాడు, నవంబర్ 30 ప్రభాతవార్త

మాలధారణ చేసిన అయ్యప్ప భక్తులు కఠిన నియమాలతో దీక్ష చేస్తారు. ఉదయాష్టమ సంధ్యలలో స్వామికి పూజలు చేస్తూ ఏక భుక్తం తింటూ 41 రోజులపాటు దీక్షను కొనసాగిస్తార ని వైసీపీ సీనియర్ నాయకుడు తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. మాలధారణ చేసిన అయ్యప్ప భక్తులు కఠిన నియమాలతో దీక్ష చేస్తారు. ఉదయాష్టమ సంధ్యలలో స్వామికి పూజలు చేస్తూ ఏకభుక్తం తింటూ 41 రోజులపాటు దీక్షను కొనసాగిస్తూ కఠిన నియమాల్లో బిక్షకు అధిక ప్రాధాన్యత ఉంది. దీన్ని ఎక్కడబడితే అక్కడ చేయ రాదు అని దీక్షలో ఉన్న భక్తులకు అన్నదానం చేయడానికి తమవంతుగా 50 వేల విరాళాన్ని వైస్ ఎంపిపి బోయ రామాంజినేయులు గురు స్వాములు మ న్లు కోసే వెంకటరాముడు, కుమ్మర రాముకి విరాళం అందజేశారు. ఈ కార్య క్రమంలో గురుస్వాములు మన్లు కోసే వెంకటరాముడు, కుమ్మర రాము తెలిపారు.

## చట్టాలపై ప్రజలందరికీ అవగాహన కలిగి ఉండాలి
### - డిఎస్‌పి వెంకటశివారెడ్డి




ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

రాప్తాడు, నవంబర్ 30 ప్రభాతవార్త

(సివిల్ రైట్స్‌డే) పౌర హక్కుల దినోత్సవం పురస్కరించుకుని మండల పరిధిలోని అయ్యవారిపల్లి అంబేద్కర్ కాలనీలో డిఎస్‌పి వెంకటశివారెడ్డి ఎస్ఐ పివై.ఆంజినేయులు తహశీల్దారు మునివేలు ఆధ్వర్యంలో గురువారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. ప్రతి పౌరుడు తన హక్కులను వినియోగించుకోవడంతోపాటు ఎస్సీ, ఎస్టీ అట్రా సిటీ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు సచివాలయ సిబ్బంది గ్రామ వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్, మాతా శిశు మరణాలపై అవగాహన కార్యక్రమ సర్వే




సర్వే నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం కల్చరల్, నవంబర్ 30 ప్రభాతవార్త

ఎయిడ్స్, మాతా శిశు మరణాలపై అవగాహన కార్యక్రమంపై ప్రజలకు ఎంత మేరకు అవగాహన ఉందన్న దానిపై సిహెచ్‌ఓ మోహన్‌బాబు, టిహెచ్‌ఓ. శివప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ షఫి సర్వే నిర్వహించారు. వారితో పాటు ఈ కార్యక్రమంలో మీనాక్షి, మహేశ్వరి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూగర్భంలో మృత్యుఘంటికలు



-ప్రమాదసమయంలో ప్రత్యా మ్నా యం కనిపించని భూగర్భ గనులు



భూగర్భ గనిలో ఇటీవల తీవ్రంగా గాయపడిన కార్మికుడు



భూగర్భంలో కలిసి పోయిన కార్మికుడు కంబగిరిస్వామి

(మొదటి పేజీ తరువాయి ) హడావుడిచేసి క్రమంగా చేతులు దులుపుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**- కొమ్ము కాస్తూ..తప్పు దాస్తూ..!**

తాజాగా కొండుపల్లి భూగర్భ గనిలో పేలుళ్ల సంభవించి ఓ కూలీ మృతి చెం దగా మరో కూలి విషమ పరిస్థితిని ఎదుర్కొంటున్నాడు. ఇలా తరచూ గని కార్మికులు మృత్యుదారి పడుతున్నా రక్షణ సదుపాయాలు కల్పించడంలోనూ, గనుల యజమానులపై చర్యలు తీసుకోవడంలోనూ అధికారులు విఫలమవుతున్నారు. సంఘటన జరిగినప్పుడు కొద్దిరోజులు క్వారీని మూసివేయించడం, రెండు మూడు నెలల తర్వాత అనుమతులిచ్చేయడం పరిపాటిగా మారిపోయింది. కొండుపల్లి సమీపంలోని భూగర్భ గనుల్లో పనిచేసే కార్మికులు శ్వాసతీసుకోవడానికి ఏర్పాటు చేయాల్సిన మెకానికల్ వెంటిలేషన్లు ఎక్కడా కనిపించవు. చిన్నపాటి మృత్యుకుహరం లాంటి గుహలోకి దూరి ప్రమాదకర పరిస్థితుల్లో ఖనిజాన్ని వెలికి తీయాల్సి ఉన్నప్పటికీ కార్మికుల భద్రత గురించి పట్టించుకోవాల్సిన గనుల భద్రత శాఖ (మైన్స్ అండ్ సేఫ్టీ) అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడటమే లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అసలు ఆ శాఖంటూ ఒకటుందని, అది తమ భద్రత పట్ల శ్రద్ధ తీసుకుంటుందనే విషయం చాలా మంది కార్మికులకే తెలియదంటే ఆ శాఖ పనితీరు ఏ స్థాయిలో ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ఏడాదికోసారి తాడిపత్రి ప్రాంతంలో ఏదో ఒకచోట జరిగే గనుల భద్రతా వారోత్సవాల్లో పాల్గొని తాము కూడా ఉన్నామని తమ ఉనికిని చాటుకుంటున్నారనే విమర్శలు గనుల భద్రతా శాఖ అధికారులపై లేకపోలేదు. కార్మికుల భద్రతపై ఇప్పటికైనా గనుల భద్రతా శాఖ దృష్టి సారించాలని కార్మికులు, కార్మిక సంఘాలు డిమాండు చేస్తున్నాయి.

## హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు



ఎయిడ్స్‌పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

నార్పల రూరల్, నవంబర్ 30 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్ట్ డైరెక్టర్లు, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ, డిఎపియుసి ఆదేశాల మేరకు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ వారి ఆధ్వర్యంలో జోనల్ సూపర్‌వైజర్ కె.పెద్దన్న బి.పప్పూరు బాలయోగి గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ అధ్యక్షతన హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దన్న, సిఎల్‌కె మారుతిప్రసాద్ విద్యార్థులకు హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. హెచ్ఐవి వ్యాధిగ్రస్తులకు ఎఆర్‌టి మందులు ఎక్కడ దొరుకుతాయో తెలియచేశారు. హెచ్ఐవి సోకిన గర్భవతి నుండి బిడ్డకు రాకుండా మందులు ఉపయోగించి రక్షించుకోవచ్చని తెలియచేశారు. అనంతరం హెచ్ఐవి ఏ విధంగా వ్యాపిస్తుంది, హెచ్ఐవి సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వారు తెలియచేశారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఆశావర్కర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

